# ఆడదాని జీవితం

రచన : శ్రీ. భోగరాజు పేర్రాజు.

(గత సంచిక తరువాయి)

ప్రేయశశిరేఖ. కుమారి అని పరిచయంగావించాను'

నమస్కార ప్రతినమస్కారాల అనంతరం నాటి పాఠ్యాంశాలను గురించి మాట్లాడు కొంటున్నాం మువ్వురం. ఇంతలో మధు తన మిత్రద్వయంతో మా ప్రక్కనే ఆసీనుడయాడు.

ఇంతలో ఇంగ్లీషు లెక్చరర్ గారు వచ్చి నాటి మొదటి కార్యక్రమం, ఆ ఏడు కాలేజి లీడరును ఎన్నుకోవడం గురించి తెలియజేసారు. గత సంవత్సరం అత్యంత నేర్పరితనంగా నాయకత్వం వహించిన నన్నే తిరిగి ఎన్నుకో వాలన్నారు కొందరు. మధు ఆ అభిప్రాయాన్ని ఖండిస్తూ 'నాయకత్వం అనేది ఎప్పుడూ ఒక్కరి చేతిలో ఉండరాదనీ ఈ ఏడు ఆ నాయకత్వాన్ని మరియొకరి కెవ్వరికైనా ఇచ్చి, అవిధంగా యింకొక నూతన వ్యక్తికి ఆ అవకాశాన్ని కలుగజేయాలనీ' అన్నాడు. లెక్చరర్, నామినేషన్ల గడువు పొడిగిస్తూ ఆ నాటికా చర్చను ఆపుచేసారు.

తన ప్రతిపాదనను అంత గట్టిగా కరుణ సమర్థించడంతో మధు తనకు తాను పరిచయం చేసుకొని, కరుణ గురించి వాడినడిగి వివరాలు తెలుసుకొన్నాడు. ఆనాటి నుండీ కలిసి మెలసి మసిలేవారు. అప్పుడప్పుడు మధు ఇంటికి కరుణ వెళ్ళడం, కరుణ గదికి మధు వెళ్ళడం కూడ జరుగుతూండేది.

నేను, 'శశి' 'కరుణ' ల మధ్య నాటిన పరిచయ విత్తనం ప్రేమ మొక్కయై ఎన్నో పూవులను పుష్పించ సాగింది, వారి మధుర ప్రణయ జీవితాన్ని ప్రతిబింబింప జేసేలా...

* * *

ఆ విధంగా గత గాధ అంతా సినిమా రీల్సు వలె నా మదిలో గిర్రున తిరిగింది. నాటి ఆ అందాల శశి నేడు ఒక ఎక్స్టెన్షన్ ఆఫీసరు హోదాలో, ఒక గ్రామ సేవిక వెంటరాగా, పల్లెటూరి అమాయిక వనిత అయిన మా అక్క 'మాకెందుకు తల్లీ ఈ శిక్షణలన్నీ' అని అంటూంటే శశి, 'కుటీర పరిశ్రమల శిక్షణావశ్యకతనూ వాటి ప్రాముఖ్యాన్ని—వాటిపై ఆధారపడి ఉన్న దేశ ప్రగతిని గురించి ఎంతో చక్కగా విపులీకరిస్తోంది తేనెలూలికే పలుకులతో, వినేవారి వీనులకింపుగా ఉండేలా.

అప్పుడు నేను గదిలోనుండి బయటకు వచ్చి 'ఆ ఇచ్చే ఉపన్యాసమేదో లోనికి దయచేసి, ఇవ్వండి కాలేజి ఛ్యూటీక్వీన్ శశిరేఖగారూ' అన్నా. పేరు పెట్టి పూర్వపు కాలేజి జీవితాన్ని గుర్తుచేసిన నా వంక తిరిగి 'ఓహోమీరా' అని వెంటనున్న గ్రామసేవికను ఏదో పని పురమాయించి పంపి, తాను లోనికి వచ్చి కూర్చుంది. మా అక్క, మేమిరువురం మాట్లాడు కొంటూంటే, ఎదుట ఉండడం దేనికని లోనికి వెళ్ళింది.

'శశిరేఖగారూ, బి. ఎ. ఆఖరు సంవత్సరం పూర్తి అయిన పిదప మీ జీవిత విశేషాలను గూర్చి తెలుసుకొన గోరుతున్నాను. మీ కభ్యంతరం లేకపోతే దయచేసి ఆ వివరాలు తెలియజేయగలరా? కరుణ ఏమయ్యాడు? మధు తిరిగి మీకేమైనా అపకారం తలపెట్టలేదుకదా?' అని ప్రశ్నల వర్షం కురిపించసాగాను.

అప్పుడామె తన గాధనిలా చెప్పసాగింది...

'ఆ నాడు కరుణ కుమార్‌తో మీరు చేసిన పరిచయమే మా ఇరువురి ప్రణయ జీవితానికీ నాందీగీతం పాడింది. పరీక్షలయిన మరునాడు అతను వాళ్ళ ఊరు వెడతాడనగా ఆ రాత్రి బీచీలో 'కరుణా' రేపు మీరు మీ ఊరు వెడుతున్నారు కదా? మరి వివాహం మాట ఏమిటి?' అని అడిగా జాలిగా, ఆదుర్దాతో అతని వంక చూస్తూ. అప్పుడతను నుదుటిమీద నాట్యమాడుతూన్న నా నల్లని ముంగురులను సవరించి, నా వీపు నిమురుతూ, నా కళ్ళలోనికి నిశ్చలంగా చూస్తూ, చిరునవ్వుతో 'పిచ్చి శశీ, నేనేమైనా సినిమాల్లోకి విలన్ ననుకొన్నావా? పని ముగించుకొని, పరారి కావడానికి. ఇంటికి వెళ్ళి మా వాళ్ళందరినీ ఒప్పించి, నిన్ను మా ఇంటి కోడలుగా రప్పిస్తానుగా' అని పలికి ఆ మరునాడే వెళ్ళిపోయాడు.

ఒక వారం రోజుల తరువాత అతనివద్దనుండి ఈ విధంగా ఒక లేఖ వచ్చింది.

శశిరేఖా...!

ఇంటికి వెళ్ళేసరికి మేళతాళాలతో, పచ్చని తోరణాలతో ఇల్లంతా హడావిడిగా ఉంది. వివాహానికి ఇంక ఐదు రోజులు మాత్రమే వ్యవధిఉంది. మొదటి రోజున ఆ వివాహం చేసుకోనని ఎంతో విముఖత చూపాను. కానీ ఆ మరుసటి రోజు రాత్రి మిత్రుడు మధు వద్దనుండీ, నీ వాతనిని వివాహం చేసుకొనుటకు అంగీకరించినట్లు, ఇంకా ఏమేమో వ్రాశాడు. ఆ లేఖ చదివిన నేను విస్మయమొంది, మా వాళ్ళతో 'నేను పట్నం వెళ్ళి వస్తాను. 90 వంతులు మీరు కుదిర్చిన సంబంధమే చేసుకొంటాను' అని తెలియజేసి పట్నం వచ్చాను. మధు ఇంటికి వచ్చి మీ ఇరువురినీ ఆ స్థితిలో చూసిన నేను ఎందుకు వచ్చానా అని బాధపడ్డాను. నీ, ఈ హఠాత్పరిణామానికి ఏదైనా కారణం చెబుతావనే ఆశతో అరుదెంచిన నేను నిన్నూ అతనినీ ఏకశయ్యపై చూడగనే, ఇక అక్కడ ఉండడం భావ్యంకాదని మా ఊరు తిరిగివచ్చి మావాళ్ళు నిశ్చయించిన సంబంధాన్నే చేసుకొన్నాను. నీవు అసలు అతనినే ప్రేమించిన పక్షంలో అతనినే వివాహ మాడవచ్చుగా? మధ్య నాకెందుకు లేనిపోని ఆశలు కల్పించావు? నేను ఈ ఊరు రావడానికి ముందు నన్నెంతో ప్రేమించి, మా ఊరు చేరిన 2 రోజులకే మధు, నీవాతనిని వివాహం చేసుకోబోతున్నట్లు లేఖవ్రాయడం, అయినా నమ్మకం కుదరక స్వయంగా సర్వం నీముఖతః తెలుసుకొనగోరి, నేవస్తే ఆ సమయంలో మీరిరువురూ ఏక శయ్యపై ఉండడం ఎలా సంబవించింది? ఈ విపరీత పరిస్థితుల అంతరార్థమేమిటి? నాకంతా అయోమయంగా ఉంది.

అసలు ఈ విపరీత పరిణామాలకు ఎవరు బాధ్యులో కూడా నాకవగత మగుటలేదు. నేను నిన్ను మన్నింపు అడగాలో లేక నీవే అపరాధివో తేల్చుకోలేకపోయాను. ఏది ఏమైనా మధు భవనంలో ఉండటమే గాక, అతనితో సుఖిస్తున్న నిన్ను నావద్దకు లాగుకొనడం సభ్యత కాదని ఎంచి నిన్నిక మరువదలచాను. తెలిసి నేనే అపరాధం చేయలేదు. తెలియకనే, నేదైనా పొరపాటు చేస్తే క్షంతవ్యున్ని.

ఇట్లు,
కరుణ.

అప్పుడాయనకు నేపోక లేఖ నీవిధంగా వ్రాసాను.

శ్రీ కరుణకుమార్ గారికి—

విచిత్ర పరిస్థితులకు అహుతిఅయి ప్రాణ సమానంగా ప్రేమించిన ప్రియుని చేతనే అనుమానించబడి, అవమానితురాలై, నికృష్ట జీవచ్ఛవం మాదిరి బరువుగా జీవిత శకటాన్ని లాగుతున్న శశిరేఖ వందనములాచరిస్తూ వ్రాయునదేమనగా—

ఆడదాని జీవితం అరిటాకు వంటిది. ముల్లువచ్చి అరిటాకుపై పడ్డా, అరిటాకువెళ్ళి ముల్లుపై పడ్డా నష్టం అరిటాకుకే.

మధునీ, నన్నూ మీరు ఏక శయ్యపై చూసిన సమయాన నేనింక ఏమని వివరించగలను? మీరెలా అకళింపు చేసుకొనగలరు? ఆసమయంలో నేకాదు, ఇప్పుడు కూడ నా కథనాన్ని మీకు సవివరంగా తెలియజేసినా, మీరు నన్ను అర్థం చేసుకోగలరనే ఆశ, ఏకోశానా లేదు. అయినా నా మనోవేదనను ఈలేఖద్వారా మీ ముందుంచితే నాకు కొంత సంతృప్తి, అంతే.

మీరు వెళ్ళిన మరునాడు ఇంటిలో కూర్చుంటే మీరు వెళ్ళిపోయారనీ, అచ్చట ఏకన్యనైనా వివాహం చేసుకుంటారనీ మున్నగు పిచ్చి పిచ్చి ఆలోచనలు నన్ను చుట్టుముట్టడంతో వాటి బారినుండి తప్పించుకొని పారిపోయి బీచ్ కి వెళ్ళి కూర్చొని కబుర్లు చెప్పుకొనే స్థలానికి వెళ్ళి మరుపురాని మధుర స్మృతులను మననం చేసుకొంటూ కూర్చొన్నాను. ఇంతలో నా వెనుకనుండి ఎవరో నా కళ్ళూ నోరూ మూసివేశారు. నాకళ్ళ గంతలూ, శరీరానికి గల కట్లూ విడివడి నేనెచట ఉన్నానో తెలుసుకొనే సమయానికి నా జీవిత పథమే మారిపోయింది. అప్పుడు నేనొక కామపశువు కౌగిలిలో, వాడి కామదాహాన్ని తీర్చే యంత్రంలా ఉపయోగపడుతున్నాను. ఆ రోజల్లా వాడు, నన్ను జీవంగల మానవ వనితగా గాక, తన కోరికను తీర్చే యంత్రంవలె కరువుదీరా వాడుకొనిన అనంతరం, నాతో అప్పటి కేవిధంగానూ అవసరంలేదని భావించి, నన్నచటనే విడచి, ఆ గదికిగల సమస్తద్వారాలూ మూయించి వెళ్ళిపోయాడు. ఆదేరోజున మన మనస్సులు విరిగి ఇరువురి మధ్య అఘాతాయి సృష్టించే విధంగా ఒక లేక వ్రాసి ఒక మనిషి

(10వ పేజీ తరువాయి)

మండలంవలె. అప్పుడప్పుడే కనుమరుగవుతూన్న సూర్య బింబం నిర్మల శ్యామలాకాశంలో నిండుగా అగుపిస్తోంది. శశి ముఖమండలంలోని నుదిటిమీది బొట్టుకూడా, అదే విధంగా వినూత్న శోభలనీనుతూ మెండుగా మెరిసి పోతూంది.

'నీవా అధికారాన్ని ఎప్పుడు ఇస్తావా అని ఆ సుముహూర్తం కోసమే ఎదురు చూస్తున్నాను శశీ, కాలేజీలో చేరి, నిన్ను చూచిన క్షణంనుండీ.! అని అన్నాను.

అంబరాన తారకలు తొంగి చూస్తుంటే, చంద్రుడు చల్లగా దీవిస్తూంటే, పంట పొలాలే పేరంటాళ్ళూ, పెండ్లి పెద్దలై మమ్ము అప్యాయంగా పరివేష్టించి యుండగా, ఆ చేలగట్లుపైగల పచ్చికయే పట్టు తివాసీలు కాగా, కోయిలమ్మ తన కమ్మని కంఠంతో కమనీయంగా మంగళ గీతాలు పాడగా, పంట కాలువలు ప్రవాహ మంజుల నాదం మా పరిణయానికి మంగళ వాయిద్యాలు కాగా...అట్టి ప్రకృతిలో, పంచ భూతాల సాక్షిగా మా పరిణయం జరిగింది, ప్రకృతిమాత చల్లని సుఖ పరిష్వంగంలో ఇరువురం ఒకరిలో ఒకరు ఏకమై మా పవిత్ర ప్రణయాన్ని, పరిణయ బంధంగా-అనుబంధాన్ని ఏర్పరచుకొన్నాం.

అనందోద్వేగాలు అవధులు మీరడంతో మూగవోయిన మే మిరువురం బాబును తీసుకొని, మా యింటి ముంగిట చేరి తలుపు తట్టాం అనుభవజ్ఞులాలైన అక్క అరనిమిషంలో అన్నీ తెలుసుకొని, చిరునవ్వుతో సాదరంగా మా ఇరువురినీ లోనికి ఆహ్వానించి, తీసుకొని వెళ్ళింది.

సంగతులన్నీ శశి చెబుతూంటే తలుపు చాటున ఉండి విన్నదట. మమ్మల్నిరువురినీ 'సిరిసంపదల' తో, 'సత్సంతానా' న్ని బడసి 'చిరంజీవులు' 'అయి వర్ధిల్లండని ఆశీర్వదించి, శశి చేతులలో గల బాబును తాను తీసుకొని 'ఇక నాకు కాలక్షేపానికి లోటులేదు' అంటూ ఇనుప పెట్టి తాళం చెవులు మా శశి చేతికప్పగించింది.

రాత్రి, నా గుండెపై తన చిబుకాన్నానించి, ఆమె నల్లని పొడుగాటి కురులు నా కన్నులముందు నాట్యం చేస్తూంటే, శశి నా కళ్ళలోనికి కొంటెగా చూస్తూ, 'నా అందమైన శరీరాన్ని నీ డెందానికి బందీగా అందజేస్తూన్నాను. ఏంచేసుకుంటావో నీ యిష్టం' అ నే భావాన్ని తన చంచల నేత్రాల ద్వారా వ్యక్తీకరిస్తోంది.

కాలేజీలో ఒకనాడు, ఒక అందమైన అమ్మాయి, అవమానాల పాలయి, ఆక్రోశిస్తోంటే ఆదుకొన్నాను. అప్పుడా అతివ కృతజ్ఞతతో నేనామెకు ఒనరించిన సహాయాన్ని భగవంతుడెన్నడూ మరువడనీ 'అన్నది కానీ నీ వంటి అందాల రాణి పొందు దొరుకుతుందని చెప్పలేదేం అని అన్నాను చిరుహాసంతో.

అప్పుడామె సిగ్గుతో మొగ్గవలె ముడుచుకు పోయి తన మోహన రూపాన్ని నా గుండెలలో దాచేసుకొని నాలో లీనమవాలనే తీరని కోరికతో, ఆ లతాంగి లత వలెనే నన్ను పెనవేసుకు పోయింది.

ఈ ప్రణయ సన్నివేశాన్నంతనూ గవాక్షాన్నుండి వీక్షిస్తూన్న కలువల రాజుని, మలయ మారుతం మందలించి, ఆ గవాక్షద్వారాలను మూసివేసింది.

